క్లుప్తంగా

తెలంగాణ పబ్లిక్‌స్కూల్ ఏర్పాటుకు కసరత్తు

మధిర: మండలంలోని జీహెచ్‌ఎస్ సిరిపురంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు సంబంధించి గురువారం హెచ్‌ఎం సీహెచ్.మురళీ మోహన్‌రావు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ చుంచు రామకృష్ణ, ఎంఈఓ వై.ప్రభాకర్ పాల్గొని స్కూల్ ఏర్పాటు విధి, విధానాలను వివరించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా సిరిపురంలో ఈ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నందున గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా 30 మందితో అడ్వైజరీ కమిటీ, 10 మందితో తల్లుల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం సీఆర్పీ కె.బాబూరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఆగస్టు 13 వరకు ఓపెన్ డిగ్రీ ప్రవేశాలు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లో ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు ఆగస్టు 13వ తేదీ వరకు ప్రవేశాలు నిర్వహిస్తామని కోఆర్డినేటర్ డాక్టర్ చీపు పూర్ణచంద్రర్‌రావు తెలిపారు. డిగ్రీలో అడ్మిషన్ పొందడానికి ఇంటర్, డిప్లొమా, ఐటీఐలలో ఏదైన ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు అర్హులని తెలిపారు. వివరాలకు 9491881910లకు సంప్రదించాలని తెలిపారు.

సన్మానం..

వైరారూరల్: మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన నూతి సత్యనారాయణ ఇటీవల టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడంతో గురువారం నూతి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సత్యనారాయణ దంపతులకు శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, పుల్లయ్య, రామకృష్ణ, ఉషారాణి, వెంకటచారీ, పట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

తనికెళ్ల విద్యార్థుల వినూత్న ప్రదర్శన

కొణిజర్ల: ఈ నెల 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని తనికెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీ దొండపాటి శ్రీనివాస్ నేతృత్వంలో విద్యార్థులు వినూత్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత దేశంలో మరుగున పడి పోతున్న యోగాను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న కంపెనీ ప్రతినిధులు

వైరారూరల్: మండలంలోని స్టేజీపినపాక గ్రామంలో సైనో విట క్రాప్ సైన్స్ లిమిటెట్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం కలుపు మందుల వినియోగం, పంటలు తెగుళ్ల బారిన పడకుండా పాటించాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. సాలు మధ్యలో ఇన్విక్స్, హరిగీస్‌క కలుపు మందులు వాడటం వలన కలుపును పూర్తి స్థాయిలో నివారించవచ్చన్నారు. కంపెనీ ప్రతినిధులు డి. ప్రశాంత్, ఎండీ. అఫ్రోజ్, రాజీవ్‌రెడ్డి, తావూరియా, సాగినేని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో లబ్ధిదారుల 'సూపర్‌చెక్'

ముదిగొండ: మండలంలోని పలు గ్రామాల్లో అధికారులు గురువారం సూపర్‌చెక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బి.భాస్కర్‌రావు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ సతీష్ ఉన్నారు.

ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

పెనుబల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి సత్తా చాటాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు అన్నారు. గురువారం మండలకేంద్రలో నిర్వహించిన విసిత భారత్ సంకల్ప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మదుసూదన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి రాము, నాగరాజు, శివకృష్ణ, సుధాకర్, మంగీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పైపులు చోరీ

చింతకాని: చింతకాని రైల్వేస్టేషన్ సమీపాన తుమ్మలమ్మ చెరువు వద్ద ఎత్తిపోతల పథకానికి సంబంధించి పైపులను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. వర్షాకాలం మొదలవడంతో పథకం ఆయకట్టు కింద పొలాల్లో పంటల సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా పైప్‌లైన్‌ను పరిశీలించడంతో పైపుల చోరీ జరిగినట్లు తేలింది. దీంతో రైతులు గురువారం ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు త్వరగా పైప్‌లైన్‌ను పునరుద్ధరించాలని కోరారు.

కరువైన 'చెత్త'శుద్ధి



బోనకల్‌లో రోడ్డుపక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం



నారాయణపురం మైనర్‌కాలువలో..

- గ్రామపంచాయతీల ఎన్నికల నిర్వహణ ఆలస్యం
- ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపం
- జీపీల్లో నిధుల లేమితో అధ్వానం

బోనకల్: పలు గ్రామాల్లో చెత్త నిర్వహణ ఇంకా చెత్తగా మారింది. సర్పంచుల పదవీకాలం పూర్తై ఏడాదిన్నర దాటినప్పటికీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ప్రజాప్రతినిధులు లేక పారిశుద్ధ్య పనులను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ గ్రామాలపై వారి పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. దీనికితోడు నిధుల లేమి శాపంగా మారింది. పంచాయతీ కార్యదర్శులు ఏదో ఒక విధంగా పనులు చేద్దామంటే ప్రభుత్వం గ్రాంట్ విడుదల చేయకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. చెత్త డంపింగ్ యార్డులకు తరలించేందుకు ఏర్పాటు చేసిన ట్రాక్టర్‌లకు డీజిల్ తెచ్చే పరిస్థితి కూడా లేకుండా పోయింది. మల్టీపర్పస్ వర్కర్స్‌కు జీతాలు కూడా సక్రమంగా ఇవ్వలేక పోతుండడంతో పాలన కుంటు పడుతుంది.

అరకొర నిధులతో..

అరకొర నిధులతో తాగునీటి పైపులైను మరమ్మతులకే సరిపోని పరిస్థితి దాపురించింది. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. మండల కేంద్రంలోని వైరా–జగ్గయ్యపేట ప్రధాన రహదారి పక్కన చెత్తాచెదారం వేస్తుండడంతో డంపింగ్ యార్డును తలపించేలా చెత్త పేరుకోని దుర్వాసన వెదజల్లుతుంది. ప్రయాణికులు ఈ మార్గంలో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రత్యేక దృష్టి సారిస్తాం..



గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తాం. అన్ని గ్రామాలకు ప్రత్యేక అధికారులు ఉన్నారు. గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్యంపై దృష్టి సారిస్తాం. మల్టీపర్పస్ వర్కర్స్ ద్వారా ట్రాక్టర్లను ఉపయోగించి ప్రతిరోజు చెత్తను తరలించేలా చర్యలు తీసుకుంటాం.

– రమాదేవి, ఎంపీడీఓ, బోనకల్

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి..



మండల కేంద్రంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. చెత్తను డంపింగ్ యార్డులకు తరలించకపోవడంతో రోడ్డు పక్కన వేస్తున్నారు. దీంతో దుర్గంధం వెదజల్లుతుంది. నారాయణపురం మైనర్ కాలువలో చిరు వ్యాపారులు కొబ్బరిబోండాలు చెత్తాచెదారం వేస్తున్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలి.

– బదావత్ హుస్సేన్, బోనకల్

మండలంలో ఎక్కడెక్కడంటే..

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద నారాయణపురం మైనర్ కాలువ ఉండడంతో చిరు వ్యాపారులు కొబ్బరిబోండాలు చెత్తాచెదారం వేస్తుండడంతో కాలువ నిండిపోయి దుర్గంధం వెదజల్లుతుంది. చికెన్‌షాపు వ్యాపారులు వ్యర్థాలను రోడ్డు పక్కనే వేస్తుండడంతో కుళ్లిన వాసనతో మురికి కంపు కొడుతుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ సిబ్బంది తొలిగించినప్పటికీ మరలా రోడ్డు పక్కనే వేస్తూ ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్నారు. మండల కేంద్రంలోని పరిస్థితి ఇలా ఉంటే గ్రామాల్లో ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పక్కన చికెన్ వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆశ్రమ పాఠశాలలో సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు



మాట్లాడుతున్న ఆర్‌కేపల్లి ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు

కారేపల్లి: మండలంలోని రేలకాయలపల్లి ఆశ్రమ బాలుర పాఠశాలలో 6,7,8,9,10వ తరగతుల్లో సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పాఠశాల సిబ్బందితో సమావేశమై, అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆసక్తి గల గిరిజన, గిరిజనేతర విద్యార్థులు పాఠశాల సంబంధిత సర్టిఫికెట్లతో వచ్చి స్పాట్ అడ్మిషన్ పొందాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో పాటు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య బోధించబడుతుందని, గత ఏడాది పదిలో నూరుశాతం ఫలితాలు సాధించిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.బిక్షం, బి.వెంకటేశ్వర్లు, జి.సక్రాం, ఎం.రాంబాబు, జి.వీరన్న, ధరావత్ సుశీల, జి.శారద, డి.తార, సీహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్తబోడుమెల్లిలో గ్రామసభ

కల్లూరురూరల్: మండలంలోని గిరిజన గ్రామమైన కొత్తబోడుమెల్లిలో మౌలిక సదుపాయాల కల్పనకు ఐటీడీఏ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఆదివాసీ, గిరిజనుల సంక్షేమానికై ఎంపిక చేసిన గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి పనులనుపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కల్లూరు తహసీల్దార్ పులి సాంబశివుడు మాట్లడుతూ.. గ్రామంలో రేషన్‌కార్డు లేని కుటుంబాలకు రేషన్‌కార్డులు మంజూరు చేయటం జరుగుతుందన్నారు. అదే విధంగా ఐటీడీఏ తరపున హాజరైన లకావత్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రజల విజ్ఞప్తులు స్వీకరించి ఐటీడీఏ ప్రధాన కార్యాలయానికి పంపడం జరుగుతుందన్నారు. అదే విధంగా తాగునీరు, సాగునీరు, రహదారుల అభివృద్ధి, ఆదివాసీ గిరిజన సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు ఐటీడీఏ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని తమ సమస్యలను అధికారులకు తెలియ చేశారు.

స్పోర్ట్స్ స్కూల్‌కు విద్యార్థుల ఎంపిక



కల్లూరు: విద్యార్థులకు బ్యాటరీటెస్ట్ నిర్వహిస్తున్న అధికారులు

బోనకల్/కల్లూరు: మండలంలోని జానకిపురం జిల్లా పరిషత్ స్కూల్‌లో గురువారం స్పోర్ట్ స్కూల్‌కి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ ఎంపిక ప్రక్రియను ఎంఈఓ దామాల పుల్లయ్య పరిశీలించారు. అదే విధంగా కల్లూరు మినీ స్టేడియం క్రీడా మైదానంలో నిర్వహించిన క్రీడా పాఠశాలల ఎంపికల్లో 15మంది విద్యార్థులు ఎంపిక కాగా.. ప్రక్రియను ఎంఈఓ పత్తపాటి నివేదిత పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్కూల్‌కి ఎంపికైన వారికి ఈ నెల 25, 26 తేదీల్లో జిల్లా స్థాయిలో సెలక్షన్ ఉంటుందని తెలిపారు. పోటీల నిర్వాహణ బాధ్యతను ప్రచార కార్యదర్శి బోడా బీమా, పసుపులేటి వీరరాఘవయ్య, అప్పారావు, సతీష్, పద్మ, త్రివేణి, కోచ్‌లు గౌతమరెడ్డి, శ్రీనివాస్, గోపాలరావు, ఫిజికల్ ట్రైనర్ నాగబాబులు నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలలో స్పోర్ట్స్ డే

ఏన్కూరు: బడిబాట కార్యక్రమంలో భాగంగా చివరిరోజైన గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్పోర్ట్స్ డే నిర్వహించినట్లు ఏన్కూరు హైస్కూల్ హెచ్‌ఎం సైదయ్య తెలిపారు. కార్యక్రమంలో పీడీ వీరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి వృద్ధాశ్రమంలో సోమవరం గ్రామానికి చెందిన కాంపెల్లి బోసు, కవిత దంపతుల వివాహవార్షికోత్సవాన్ని పురస్కరించుకోని గురువారం నీతోడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపన అధ్యక్షుడు నందిగామ మనోహర్, పాస్టర్ శాంసన్, వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

సాయినాథుడికి వెండిపాత్ర బహూకరణ



వెండిపాత్రను బహూకరిస్తున్న పసుమర్తి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు

పెనుబల్లి: వీయం బంజర్ రాజ సాయి మందిరంలో కొలువై ఉన్న సాయిబాబాకు పసుమర్తి శ్రీనివాసరావు, అనిత దంపతుల కుమారుడు ముఖేస్ గుప్తా జన్మదినం సందర్భంగా అన్న ప్రసాద నివేదన చేయుటకు రూ.30 వేల విలువైన వెండి పాత్రను బహూకరించినట్లు ఆలయ నిర్వాహకుడు జెన్నారెడ్డి నరసింహారెడ్డి తెలిపారు. గతంలో వీరి కుటుంబం తరుపున సాయిబాబాకు వెండి కిరిటాన్ని కూడా బహుకరించినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు సాయిమణికంఠ, జె.విజయ, ఉమా, శ్యామల పాల్గొన్నారు.

సీపీఐ గ్రామశాఖ మహాసభ..



మాట్లాడుతున్న బాగం హేమంతరావు

కొణిజర్ల: మండల కేంద్రంలోని దొండపాటి భవన్‌లో గురువారం తోటపల్లి సీతారాములు, చింతల ఆదినారాయణ ఆధ్వర్యంలో సీపీఐ గ్రామశాఖ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌ల మతోన్మాదానికి కమ్యూనిజమే సరైన సమాధానం చెబుతుందన్నారు. అనంతరం సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శిగా స్వర్ణ రమేష్, సహాయ కార్యదర్శిగా తోటపల్లి సీతారాములు, చింతల ఆదినారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సభలో సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రాబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, వెంకన్న, అడపా బాబు, వెంకయ్య, ప్రసాద్, సోమయ్య, నరసింహారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పొంగులేటి పర్యటన

తల్లాడ: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం తల్లాడ మండలంలో పర్యటించనున్నారు. ఈసందర్భంగా మండలంలోని నారాయణపురంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఆతర్వాత జీఎస్‌ఆర్ గార్డెన్‌లో జరిగే కాంగ్రెస్ శ్రేణుల సమావేశంలో ప్రసంగించనున్నారు. ఈ సమావేశంలో ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తదితరులు పాల్గొంటారు.

మధిర: మధిరలో శుక్రవారం పర్యటించనున్న మంత్రి.. డాక్టర్ జంగా నవీన్‌రెడ్డి, హైకేర్ ఆస్పత్రి ఎండీ ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యాన నిర్మించిన ఆస్పత్రి నూతన భవనాన్ని ప్రారంభించనున్నారు.

ప్రజలకు అండగా నిలుస్తా..

కారేపల్లి: ప్రజల్లోనే ఉంటూ వారి కష్టసుఖాల్లో అండగా నిలుస్తానని వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములునాయక్ తెలిపారు. మండలంలోని గేటురేలకాయలపల్లి మాజీ సర్పంచ్ బానోతు సక్రాం సతీమణి సరోజ ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే పరామర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల సత్యనారాయణ, మాలోతు శంకుతల, రావూరి శ్రీనివాసరావు, వాంకుడోతు జగన్‌నాయక్, ఉన్నం వీరేందర్, ధరావత్ మంగీలాల్, అడ్డగోడ ఐలయ్య, హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధివైపు దృష్టి సారించాలి

కారేపల్లి: ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా.. యువత స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, తహసీల్దార్ సంపత్‌కుమార్ తెలిపారు. గురువారం కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో హన్మకొండ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అశోక్ డిజిటల్ స్టూడియోస్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సై గోపి, సింగరేణి మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, మాజీ రైతుబంధు మండల కన్వీనర్ రమేష్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ భద్రునాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాలాజీ, హేమలత, కళాకారుడు శంకర్, గోపాల్, స్టూడియో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు వితరణ



నోట్ పుస్తకాలను అందజేస్తున్న ఎంఈఓ మురళీమోహన్

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు, సఖినవీడు గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు దాతలు నీలం అవినాష్, వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డిలు నోట్ పుస్తకాలు వితరణ చేశారు. గురువారం ఆయా పాఠశాలల్లో జరిగిన ప్రత్యేక సమావేశాల్లో ఈ నోట్ పుస్తకాలను ఎంఈఓ బి.మురళీమోహన్‌రావు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రంగారెడ్డిలు విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు గురునాధరెడ్డి, సుధాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ విజయ్‌భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెనూ పక్కాగా అమలు చేయాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కల్లూరురూరల్: విద్యార్థులకు మెనూ పక్కాగా అమలు చేయాలని కల్లూరు ఎంపీడీఓ దాసరి చంద్రశేఖర్, తహసీల్దార్ పులి సాంబశివుడు తెలిపారు. గురువారం మండలంలోని గిరిజన గ్రామమైన బోడుమిల్లిలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం, కూరలు, ఇతర వంటకాలను అధికారులు పరిశీలించారు. విద్యార్థులకు శుభ్రమైన ఆహారం అందించాలని, అదే విధంగా ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం తయారు చేసి విద్యార్థులకు అందించాలని పాఠశాల హెచ్‌ఎంను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని కోరారు.

చింతకాని: మండలంలోని పాతర్లపాడు హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఎంఈఓ రామారావు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. పాఠశాలల్లో భోజనం తయారు చేసే ఏజెన్సీ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

డీఈఓకు వినతి



డీఈఓ సత్యనారాయణకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

సత్తుపల్లిరూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం సత్తుపల్లికి వచ్చిన జిల్లా విద్యాశాఖ ప్రధాన అధికారి సామినేని సత్యనారాయణకు కార్మికులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు ఇవ్వాలన్నారు. ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు, కాంప్లెక్స్ హెచ్‌ఎం శైలజకుమారి, ఏఐటీయూసీ సత్తుపల్లి మండల కార్యదర్శి రామారావు, కార్మికులు పాల్గొన్నారు.

అవగాహనతోనే సికిల్ సెల్ వ్యాధి నివారణ సాధ్యం



మధిర: అవగాహన కల్పిస్తున్న వైద్యులు

మధిర: సికిల్ సెల్ అనీమియాను నివారించాలంటే అవగాహనతోనే సాధ్యమవుతుందని వైద్యాధికారి బి.సాయి, సీహెచ్‌ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. సికిల్ సెల్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని దెందుకూరు, శుక్రవారపేట గ్రామాల్లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే నెల 3 వరకు సికిల్ సెల్ అనిమియాపై ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది లంకా కొండయ్య, ఎఎన్‌ఎమ్ రత్నమాల, ఆశ కార్యకర్తలు సత్యవతి కల్యాణి, బేగం ఐకేపీ అంగన్‌వాడీ జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు పీహెచ్‌సీలో గురువారం వరల్డ్ సికిల్ సెల్ డే నిర్వహించి, వైద్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి ప్రశాంత్ మాట్లాడుతూ.. ఈ వ్యాధి ఒక వారసత్వంగా వచ్చే రక్త రుగ్మత అన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రంజిత్, కార్తీక్, లక్ష్మిలో హిత, అశ్విని, సూపర్ వైజర్లు వేణుగోపాల్, లతాశ్రీ, పంచాయతీ సెక్రటరీ అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ఐ.రత్నమనోహర్ మాట్లాడారు. సికిల్ సెల్ అనిమియా అనేది వంశ పారం పర్యంగా సంక్రమిస్తుందని, వివాహానికి ముందే యువతీ, యువకులు రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, కమల, భద్రమ్మ, రాజశ్రీ, రాజ్‌కుమార్, సంజీవ్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, రాంబాయి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన బడిబాట బైక్ ప్రచార యాత్ర

కల్లూరు: మండలంలోని చెన్నూరు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం దంతాల సుధాకర్ చేపట్టిన బడిబాట బైక్ ప్రచార యాత్ర గురువారం కల్లూరులో ఎంఈఓ నివేదిత ఆధ్వర్యంలో ముగించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నివేదిత మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా అనేక గ్రామాల్లో బడిబాట బైక్ ప్రచార యాత్ర నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన సుధాకర్‌ను అభినందించారు. ఆయనను అభినందించిన వారిలో పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌కే చాంద్ సాహెబ్, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కొడిశాల విజయ్‌కుమార్, పీఈటీ పి.వీరరాఘవయ్య ఉన్నారు.

బడిబాట ప్రచారం..



బోనకల్‌లో బడిబాట నిర్వహిస్తున్న కళాకారులు

బోనకల్: మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బడిబాట కార్యక్రమం జరిగింది. జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో, 'తెలంగాణ సాంస్కృతిక సారథి'చాపలమడుగు కోటేశ్వరరావు బృందం కళాకారులు బడి బాట, చదువుల ప్రాధాన్యతను వివరిస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామాల పుల్లయ్య, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'అబద్ధాలతో అధికారంలోకి వచ్చారు..'

మధిర: కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఆ అబద్ధాలనే కొనసాగిస్తోందని బీఆర్‌ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. గురువారం మధిరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో సందర్భంగా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. సుజల స్రవంతి తాగునీరు స్కీం తీసేసి జాలముడి ప్రాజెక్ట్ కట్టారు దాని నుండి ఇప్పటివరకు చుక్క తాగునీరు ఎవరికీ అందలేదని, ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన మధిర బస్టాండ్‌ను అభివృద్ధి పేరుతో తొలగిస్తున్నారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ మధిరలో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని వెంటనే ప్రారంభించి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. మధిరలో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం ఎవరికి అర్థం కాని పరిస్థితుల్లో ఉందన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహానికి లింగాల కమల్‌రాజు పూల మాలలు వేశారు.

పలువురికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కల్లూరురూరల్: కల్లూరు మండలం చంద్రుపట్లలో గురువారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ ఘటనల్లో మృతి చెందిన వారి కుటుంబాలనే కాక బీఆర్‌ఎస్ నాయకుడు బొక్క వెంకటేశ్వరరావు, పైళ్ల మోహన్‌రావును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, గొల్లమందల ప్రసాద్, సీహెచ్.కిరణ్‌కుమార్, వల్లభనేని శ్రీను, దొడ్డపునేని రవి, వల్లభనేని రవి, గోను రమణయ్య పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యుడు రాములు

ఏన్కూరు: టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏన్కూరులోని బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం టీబీ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి రాములు విద్యార్థులకు స్కానింగ్ నిర్వహించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, సూపర్‌వైజర్ సురేష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచి, రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రజల స్వరం తెలిసిన నాయకుడని కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తల్లాడ: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి క్యాంప్ కార్యాలయంలో..